
రేవంత్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న రహమత్ అలీ తదితరులు


చిన్నారికి ఈద్ ముబారక్ తెలియజేస్తున్న నగర పోలీసు కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి


హకీంపేట్ ఈద్గాలో రంజాన్ ప్రార్థనల్లో ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్


మాజీ హోంమంత్రిని కలిసిన బీఆర్ఎస్ నాయకురాలు శాంతిదేవి, చిత్రంలో కేటీఆర్

భక్తిశ్రద్ధలతో రంజాన్

పాతబస్తీలో ఈద్–ఉల్–ఫితర్ (రంజాన్) వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ముస్లింలు గురువారం ఉదయం మీరాలం ఈద్గా, మక్కా మసీదులతో పాటు తమ తమ ప్రాంతాల్లోని మసీదులలో సామూహిక ప్రార్థనలు నిర్వహించి ఒకరికొకరు ఆలింగనం చేసుకొని ఈద్ ముబారక్ తెలియజేసుకున్నారు. హిందువులు సైతం తమ తమ ప్రాంతాలలోని ముస్లింలకు పండుగ శుభాకాంక్షలు తెలియజేసి మతసామరస్యాన్ని చాటి చెప్పారు. పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

– చార్మినార్, అబిడ్స్, మెహిదీపట్నం జోన్ల బృందం




మీరాలం ఈద్గా వద్ద ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు


ఎంపీ అసదుద్దీన్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న సునంద, రమేష్


వేడుకల్లో మిషన్ యూనిటీ సభ్యులు


మీరాలం ఈద్గా వద్ద..


షబ్బీర్ అలీకి శుభాకాంక్షలు తెలుపుతున్న పర్వతాల రాజేందర్


తలాబ్ కట్టాలో రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకుంటున్న యువకులు


డబీర్‌పురాలో..మీర్ ఫిరాసత్ అలీ బాక్రీ, మౌలానా మహ్మద్ ఫిర్దౌస్ ఖిబ్లా


మహ్మద్ అలీ షబ్బీర్‌కి ఈద్ ముబారక్ తెలియజేస్తున్న కే ఎస్ ఆనంద్ రావు


సయ్యద్ హమీదుద్దీన్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తున్న గాజుల అంజయ్య


కుతుబ్‌షాహీ ఈద్గా కమిటీ ప్రతినిధులను సన్మానిస్తున్న రాజువస్తాద్ తదితరులు


గోల్కొండ కుతుబ్‌షాహీ ఈద్గాలో ప్రార్థనలు చేస్తున్న మతీన్‌అలీషా ఖాద్రీ


ఎస్.ఎం.హుస్సేన్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న కె.ఆర్.రాజ్‌కుమార్


గోల్కొండ ఈద్గా వద్ద ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంప్


శుభాకాంక్షలు తెలియజేస్తున్న ఎమ్మెల్యే కౌసర్


బీఆర్ఎస్ నాయకుడు సలీమ్‌కు శుభాకాంక్షలు తెలిపిన నరహరిచారి తదితరులు

పాతబస్తీలో పారిశుద్ధ్య సిబ్బంది స్పెషల్ డ్రైవ్

చార్మినార్: ఈద్–ఉల్–ఫితర్ పండుగను పురస్కరించుకొని చార్మినార్, మక్కా మసీదు, గుల్జార్‌హౌజ్, పత్తర్‌గట్టి, మదీనా తదితర ప్రధాన రోడ్లలో గురువారం ఉదయం జోనల్ కమిషనర్ వెంకన్న పారిశుద్ధ్య సిబ్బందితో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. మదీనా నుంచి శాలిబండ చౌరస్తా వరకు పారిశుద్ధ్య సిబ్బందిని అత్యధిక సంఖ్యలో రంగంలోకి దింపి వీధుల్ని శుభ్రం చేయించారు. మక్కా మసీదు, చార్మినార్ పరిసర ప్రాంతాల్లో ప్రత్యేక దృష్టి సారించారు. మీరాలం ఈద్గాతో పాటు మక్కా మసీదు ప్రాంగణంలో ముస్లింలు సామూహిక ప్రార్థనలు నిర్వహించనున్నందున ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు దగ్గరుండి తగిన ఏర్పాట్లు చేశారు.

ముగిసిన రంజాన్ మార్కెట్


సందడి లేని మక్కా మసీదు–చార్మినార్ రోడ్డు

చార్మినార్: పాతబస్తీలో నెల రోజుల పాటు కొనసాగిన రంజాన్ మార్కెట్ ముగిసింది. గురువారం వీధులన్నీ ఖాళీగా కనిపించాయి. రంజాన్ పండుగ కావడంతో తెల్లవారు జాము వరకు రంజాన్ మార్కెట్ కొనసాగిన ప్రధాన రహదారులు బోసిపోయి కనిపించాయి. మదీనా నుంచి మక్కా మసీదు వరకు నెల రోజులుగా ప్రధాన రోడ్డులో రంజాన్ మార్కెట్ కొనసాగింది. తమకు అవసరమైన వస్తువులను ఖరీదు చేయడానికి నగరంలోని ఇతర ప్రాంతాల నుంచి ప్రజలు పాతబస్తీకి వచ్చేవారు. దీంతో నెల రోజుల పాటు చార్మినార్ పరిసరాలు రంజాన్ మార్కెట్‌తో కిటకిటలాడాయి. ఈ నెల 9,10వ తేదీల్లో ఇసుక వేస్తే రాలనంత జనం రంజాన్ మార్కెట్‌లో సందడి చేశారు. ఇలా నెల రోజుల పాటు కొనసాగిన రంజాన్ మార్కెట్ ఈదుల్ ఫితర్ పండుగతో ముగిసింది.

'దళితులను ఒకే వేదికపైకి తీసుకువస్తాం'


బ్రోచర్ ఆవిష్కరిస్తున్న ప్రొఫెసర్ గాలి వినోద్‌కుమార్

సుల్తాన్‌బజార్: ప్రపంచ వ్యాప్తంగా నివసిస్తున్న భారతదేశ మూల వాసులైన దళితుల సామాజిక, ఆర్థిక, రాజకీయ, తాత్విక, సాంస్కృతిక తదితర రంగాల్లో ఉన్న వారందరిని ఒకే వేదికపైకి తీసుకువచ్చేందుకు జై భీమ్ గ్లోబల్ కమ్యూనిటీ నెట్‌వర్క్ యాప్‌ను రూపొందించినట్లు యాప్ ఫౌండర్ రమేష్ తెలిపారు. గురువారం హైదర్‌గూడలోని ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో విశ్వజన కళా మండలి జాతీయ అధ్యక్షుడు మాస్టర్ జి.ప్రొఫెసర్ గాలి వినోద్‌కుమార్, అధ్యక్షుడు విప్లవ్ గాంధీ తదితరులు ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రపంచ వ్యాప్తంగా నివసిస్తున్న దళితులు తమ,తమ ఆలోచనలు, అభిప్రాయాలను, మంచి చెడులను ఒకరితో మరొకరు పంచుకోవడానికి ఈ యాప్‌ను తీసుకురావడం జరిగిందన్నారు. అదేవిధంగా అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని ఎస్సీ సబ్‌ప్లాన్ అంటే ఏమిటి అనే అంశంపై వ్యాస రచన పోటీలను నిర్వహిస్తున్నామని వ్యాసాలు రాసిన వారు ఈనెల 20వ తేదీ వరకు 99120 43013కు వ్యాసాలు పంపాలని కోరారు.

బీఆర్ఎస్ విజయానికి కృషి చేయాలి


ఎంపీ అభ్యర్థి శ్రీనివాస్ యాదవ్‌ను సన్మానిస్తున్న రాంరెడ్డి

చాంద్రాయణగుట్ట: బీఆర్ఎస్ పార్టీ హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థి శ్రీనివాస్ యాదవ్ గురువారం చాంద్రాయణగుట్ట నియోజకవర్గం నాయకులను కలుసుకున్నారు. పార్టీ చాంద్రాయణగుట్ట ఇన్‌చార్జి ముప్పిడి సీతారాం రెడ్డిని ఆయన నివాసంలో కలుసుకొని పార్టీ విజయం కోసం తీసుకోవాల్సిన అంశాలపై చర్చించారు. ముస్లిం మైనార్టీల సంక్షేమం బీఆర్ఎస్ హయాంలోనే కొనసాగిందని పేర్కొన్నారు. పార్లమెంట్‌లో అత్యధిక స్థానాలలో విజయం సాధించి తెలంగాణ వాణి వినిపించేందుకు కార్యకర్తలంతా కష్టపడి పని చేయాలన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ యాదవ్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆయా డివిజన్ల నాయకులు జమ్మిచెట్టు రాజు, నరేష్, బాలరాజు, దిలీప్, సాయి పాల్గొన్నారు.

అమ్మతనం మహిళలందరికీ వరం


డాక్టర్ ఎవిటా ఫెర్నాండెజ్

అబిడ్స్: అమ్మతనం మహిళలందరికీ వరం లాంటిదని ఫెర్నాండెజ్ ఫౌండేషన్ చైర్‌పర్సన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఎవిటా ఫెర్నాండెజ్ పేర్కొన్నారు. మహిళలందరూ సురక్షిత మాతృత్వం పొందడం ఎంతో అవసరమన్నారు. ఫెర్నాండెజ్ ఫౌండేషన్‌లో జాతీయ సురక్షిత మాతృత్వ దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..గర్భం, ప్రసవం మహిళలందరికీ ఎంతో ఆనంద సమయమన్నారు. తమ ఆసుపత్రి ఆధ్వర్యంలో అధిక నాణ్యత, ఆధారిత సంరక్షణను అందించడానికి కృషి చేస్తున్నామన్నారు. ప్రతి గర్భిణికి సానుకూల ప్రసవ అనుభవాన్ని అందించాలన్నారు. ప్రతి తల్లి స్వరం వినిపించే ప్రసవ వాతావరణాన్ని సృష్టించడమే మనం చేయగల ఏకైక మార్గమని ఆమె అన్నారు.

పుస్తకావిష్కరణ



గన్‌ఫౌండ్రీ: ప్రతి వ్యక్తి జీవితంలో ఒక కథ ఉంటుందని దానికి అక్షరబద్ధం చేసే సామర్థ్యం ఉన్నవారు కథారూపంలోకి తెస్తారని డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు ఆచార్య సీతారామారావు అన్నారు. గురువారం రవీంద్రభారతిలో తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో పీవీ సాహిత్య పీఠం ఆధ్వర్యంలో రచయిత్రి డాక్టర్ కె.పద్మలత రచించిన మార్పు మంచిదే పుస్తకావిష్కరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఈ పుస్తకంలోని ప్రతి కథ వాస్తవ జీవితాలకు ప్రతీక అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కథా రచయిత కాలువ మల్లయ్య, కవయిత్రి ఎస్.రమాదేవి, సంస్థ అధ్యక్షుడు కేవీ సంతోష్‌బాబు, రాజేంద్రరాజు పాల్గొన్నారు.

వైభవంగా కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు


చిన శేష వాహనంపై స్వామి వారి ఊరేగింపు

లంగర్‌హౌస్: రాములోరి వసంత నవరాత్రి బ్రహ్మోత్సవాలు వైభవంగాకొనసాగుతున్నాయి. శ్రీరామ నవమి పురస్కరించుకొని జానకీ సమేత వీరవెంకట విజయరాఘవ స్వామి ఆలయంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాల్లో భక్తులు అధికంగా పాల్గొంటున్నారు. పీఠాధిపతులు 1008 రాహుల్‌దాస్ బాబా ఆధ్వర్యంలో వేదపండితులు రాజనర్సిహచారి చేతుల మీదుగా గురువారం ఆదిత్య ఉదయం పారాయణం, హోమం నిర్వహించారు. ఇందులో భాగంగా బుధవారం రాత్రి స్వామి వారు చిన శేష వాహనంపై దర్శనమిచ్చారు. స్వామి వారిని లంగర్ హౌస్ వీధుల్లో భక్తిశ్రద్ధలతో ఊరేగించారు.

అన్ని వర్గాల సంక్షేమానికి కృషి


కల్వ సుజాతను సన్మానిస్తున్న పలువురు ప్రముఖులు

గన్‌ఫౌండ్రీ: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్నివర్గాల సంక్షేమానికి కృషి చేస్తుందని తెలంగాణ రాష్ట్ర వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత తెలిపారు. గురువారం ఆదర్శ్‌నగర్‌లోని బిర్లా సైన్స్ సెంటర్‌లో స్త్రీ హస్తినా మహిళా మండలి ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో సేవలందించిన వారికి ఉగాది పురస్కారాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..ఈ క్రోధినామ సంవత్సరం ప్రజలందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు. అన్నివర్గాల ప్రజలు వృద్ధి సాధించాలని కోరారు. తలసేమియా కుటుంబాలకు చేయూతనివ్వడానికి కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమన్నారు. బ్రహ్మశ్రీ సీతారామశర్మ పంచాంగ శ్రవణాన్ని వినిపించారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ ప్రావిడెంట్ కమిషనర్ పావని, వ్యక్తిత్వ వికాస నిపుణులు మైనంపల్లి రజిత, వ్యాపారవేత్త నాగరాణి, సంస్థ అధ్యక్షురాలు డాక్టర్ పూర్ణశాంతిగుప్తా పాల్గొన్నారు.

స్ఫూర్తిప్రదాత జ్యోతిబా పూలే

వాడవాడలా మహాత్మా జ్యోతిబబా పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అధికారులు, నాయకులు పూలే విగ్రహాలకు, చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. పలువురు మాట్లాడుతూ మహాత్మా జ్యోతిబా పూలే అడుగు జాడల్లో నడవాలను సూచించారు. – అబిడ్స్, చార్మినార్, మెహిదీపట్నం జోన్ల బృందం


పూలే విగ్రహానికి నివాళులర్పిస్తున్న అందె ఉషా కన్న


నివాళులర్పిస్తున్న హైదరాబాద్ బీజేపీ పార్లమెంటు అభ్యర్థి మాధవీలత తదితరులు


నివాళులర్పిస్తున్న సిటీ సివిల్ కోర్టు న్యాయవాదులు


నివాళులర్పిస్తున్న బీజేపీ రాష్ట్ర కార్యాలయ కో ఆర్డినేటర్ గోపాల్‌జీ తదితరులు


నివాళులర్పిస్తున్న ఓబీసీ సెంట్రల్ కమిటీ చైర్‌పర్సన్ భాగ్యలక్ష్మి తదితరులు


గుడిమల్కాపూర్‌లో.. మాజీ మంత్రి పుష్పలీల, కాంగ్రెస్ నాయకులు


నివాళులర్పిస్తున్న టీపీసీసీ కార్యదర్శి మణిలాల్‌షా, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు


చాంద్రాయణగుట్టలో..


నివాళులర్పిస్తున్న ఇన్‌స్పెక్టర్ నాగదుర్గా ప్రసాద్, కమిటీ ప్రతినిధులు